షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 26 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 8 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 26 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 8 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## ప్రమాణ స్వీకారానికి మహారాష్ట్ర ప్రతిపక్ష ఎమ్మెల్యేల నిరాకరణ

- మాకు ఈవిఎంలపై అనుమానాలున్నాయి.
- ఎన్నికల్లో జరిగిన మోసానికి నిరసనగా మేము ఈ రోజు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నాం
- ప్రజాస్వామ్య వ్యవస్థ హత్య చేస్తున్నారు
- ఉద్ధవ్ శివసేన పార్టీకి చెందిన ఆదిత్య ఠాక్రే



## విద్య ద్వారానే సామాజిక మార్పు

- బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం
- ఆరు నెలల్లో టీచర్ పోస్టుల భర్తీ!
- చంద్రబాబు ఆలోచనలతో ఏపి మోడల్ విద్యా వ్యవస్థ
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు
- మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో మంత్రి లోకేష్



**బాపట్ల**

ఆరు నెలల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీటింగ్ లో భాగంగా శనివారం బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు - మిగతా3లో




## అదానీ స్కాంలో జగన్‌పై విచారణ చేయించండి

- అనాడు జగన్ అమ్ముడుపోతే.. ఈనాడు మీరు అమ్ముడుపోయారా..
- మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా లంచాలు తీసుకున్నారు
- నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది కాదా
- నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఎందుకు ఉంటున్నారు
- ఏసీబీతో విచారణ చేయించాలి..

**విజయవాడ**

రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు ఏపీ ప్రభుత్వం స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని నిలదీశారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా అని వైఎస్ షర్మిల అడిగారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని - మిగతా3లో

## విద్యా శాఖలో ఓ చరిత్ర

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం
- బాపట్ల జిల్లాలో హాజరైన సీఎం చంద్రబాబు
- మానవ సంబంధాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ నుంచి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి
- ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థ ద్వారా డ్రగ్స్ రక్కసిని ఖచ్చితంగా అణిచివేస్తాం
- పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి
- పిల్లల చదువు, అలవాట్లపై తల్లిదండ్రులు దృష్టిని సారించాలి : చంద్రబాబు



**బాపట్ల/కడప**

రాష్ట్ర విద్యా శాఖ శనివారం ఓ చరిత్ర సృష్టించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. బాపట్ల బాపట్ల జిల్లా మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. అక్కడ అర్ధాంతరంగా నిలిచి పోయిన పాఠశాల భవనాన్ని వారు పరిశీలించారు. అనంతరం అక్కడ విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి విద్యార్థుల తల్లులతో మాట్లాడారు. టగ్గాఫ్ వార్ పోటీలను సీఎం చంద్రబాబు తిలకించారు. సీఎం చంద్రబాబు వెంట విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉన్నారు. ఇదిలా ఉండగా కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పాఠశాలల స్థలాలను కబ్జాకు పాల్పడే వారిపై గూండా యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని - మిగతా3లో

## టీడీపీలో చేరుతున్నా: వాసిరెడ్డి పద్మ

- ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ
- ఈరోజు టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిని కలిసిన వైనం
- వారం రోజుల్లో టీడీపీలో చేరుతానని వెల్లడి



## బిగ్‌షాట్‌ల నుంచి వారిని రక్షించండి



- చంద్రబాబుకు మాజీ మంత్రి యనమల లేఖ
- కాకినాడ సెజ్ కోసం బీసీ వర్గాలు 10 వేల ఎకరాల భూమి కోల్పోయాయన్న యనమల
- రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎంకు విన్నపం
- బిగ్ షాట్ ల నుంచి బీసీ రైతులు, మత్స్యకారులను రక్షించాలన్న యనమల

**అమరావతి**

కాకినాడ సెజ్ లో మత్స్యకారులు, చిన్న రైతుల నుంచి తక్కువ ధరకు భూములు కొన్న పెద్ద కంపెనీలు లాభపడ్డాయని యనమల అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన లేఖ రాశారు. తక్కువ ధరకు సెజ్ లో భూమిని కొనుగోలు చేసిన కేవీ రావు... దాన్ని వందల కోట్లకు జీఎంఆర్ సంస్థలకు అమ్మారని చెప్పారు. ఆ తర్వాత జగన్ బినామీ అయిన అరబిందో సంస్థకు దాదాపు రూ.4 వేల కోట్లకు విక్రయించారని తెలిపారు. రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరారు. కాకినాడ పోర్టు ద్వారా దివీస్ సంస్థ కూడా లబ్ధి పొందిందని చెప్పారు. - మిగతా3లో



## మోదీని చంపుతామంటూ బెదిరింపు మెసేజ్

- రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్టు గుర్తించాం
- నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాన్ని వెంటనే అక్కడికి పంపామని అధికారుల వెల్లడి
- ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుడుకు పథకం వేసినట్టు ఆ మెసేజ్
- మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానం

## కడప పరిస్థితి ఇంత దారుణంగా ఉంటుందనుకోలేదు

- కడప నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారన్న పవన్
- ఇక్కడ అన్ని సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నానని వ్యాఖ్య
- పులివెందుల తాగునీటి ప్రాజెక్ట్ కు రూ. 45 కోట్లు ఇచ్చామని వెల్లడి
- రాయలసీమ అంటే వెనకబడిన ప్రాంతం కాదు
- అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం



**కడప**

కడప మున్సిపల్ స్కూల్ లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడపలో ఇంత నీటి సమస్య ఉందని తాను అనుకోలేదని ఆయన చెప్పారు. ఈ ప్రాంతం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు అయ్యారని... అందుకే ఇక్కడ అన్ని సమస్యలు తీరిపోయి ఉంటాయని తాను భావించానని చెప్పారు. కానీ కడప పరిస్థితి ఇంత దారుణంగా ఉంటుందనుకోలేదని వ్యాఖ్యానించారు. పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ. 45 కోట్లు ఇచ్చామని పవన్ తెలిపారు. నీటి సమస్యను తీర్చి ఇక్కడి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇస్తున్నానని చెప్పారు. తాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాయలసీమ అంటే వెనకబడిన ప్రాంతం కాదని... అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతమని చెప్పారు. అన్నమయ్య, వేమన, పుట్టపర్తి నారాయణాచార్యులు, కేవీ రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయులు పుట్టిన గడ్డ రాయలసీమ అని అన్నారు. - మిగతా3లో

# విద్య ద్వారానే సామాజిక మార్పు

-మొదటిపేజీ తరువాయి

మా స్కూల్ లో పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్నకు టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్ లాగే అనిపిస్తారు. మా వాడు హైదరాబాద్ నేను అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు. ఎంత ఒత్తిడిలో ఉన్నా... ఎన్ని పనులు ఉన్నా.. పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను. సరదాగా కాసేపు వాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం. మెగా పిటిఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుంది. ఒక వ్యవస్థ బాగుపడాలంటే.. అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలి. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం గారు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు–వారి తల్లిదండ్రులు, చదువు చెప్పే ఉపాధ్యాయులు–గైడ్ చేసే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నాం.

**పేరెంట్ – టీచర్ మీటింగ్ ఒక చరిత్ర**

పేరెంట్–టీచర్ మీటింగులు అన్ని చోట్లా జరుగుతాయి.. కానీ మన పేరెంట్–టీచర్ మీటింగ్ ఒక రికార్డు. రాష్ట్రమంతా ఒకేసారి వేలాది స్కూళ్లలో, లక్షలాది విద్యార్థులు–టీచర్లు–తల్లిదండ్రులు సమావేశం కావడం ఒక చరిత్ర. రాష్ట్ర వ్యాప్తంగా 45094 ప్రభుత్వ, మరియు ఎయిడెడ్ పాఠశాలలలో ఒకేసారి నిర్వహిస్తున్నాం. ఇందులో 35 లక్షల మంది విద్యార్థులు, 71 లక్షల తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజాప్రతినిధులు



పాల్గొంటున్నారు. ఈ సమావేశాలతో బడితో తల్లితండ్రులకు ఆత్మీయ బంధంఏర్పడుతుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయి. పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నాం. హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో కొన్ని టెస్టులు చేసి ఆ రిపోర్ట్ కూడా పొందుపరుస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉందో తల్లిదండ్రులు, టీచర్లకు తెలుస్తుంది. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి దీని ద్వారా ఆస్కారమేర్పడు తుంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నాపై పెట్టారు. విద్యాశాఖ అంటే ఎన్నో సవాళ్లతో కూడినది...అయినా ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహిస్తున్నాను. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.

విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది మన లక్ష్యం. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నాం. స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిపెట్టాం. అన్ని స్కూల్స్ లో టేబుల్స్ , లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, త్రాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం లా అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోము. విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసుకుంటున్నాం. డ్రగ్స్, గంజాయి కి ఎడిక్ట్ అవ్వడం వలన ఒక తరం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్ పై యుద్ధం చేస్తున్నాం. ఇందుకోసం క్యాబినెట్ సబ్ కమిటీ, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల కంటే ప్రభుత్వ పాఠశాలల టీచర్లు బాగా పాఠాలు చెబుతారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత. సిఎం ఆదేశాల మేరకు రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తాం, ప్రభుత్వ పాఠశాలలను 4 స్టార్ రేటింగ్ కు తీసుకురావాలన్న సిఎం ఆదేశాలను పాటిస్తాం. మిషన్ మోడ్ లో కార్యక్రమం చేపడుతున్నాం. ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అవసరం. విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లే నా బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ కోరారు.

# విద్యా శాఖలో ఓ చరిత్ర

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

కడప జిల్లాలో పాఠశాలల్లో ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్కూల్స్ కి ధీటుగా ఎదగాలి. విద్యార్థులు, పాఠశాలల్లో సమస్యల పరిష్కారం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఆడబిడ్డల భద్రత బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. మాదకద్రవ్యాల వ్యాప్తి, సామాజిక మాధ్యమాల పట్ల తల్లిదండ్రుల్లో అప్రమత్తత అవసరం. కడప జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులైనా ఈ ప్రాంత తాగు నీటి సమస్యలు తీరలేదు. కడప తాగు నీటి కష్టాలు తీర్చేందుకు కషి చేస్తాం.

ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చార న్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు.

కడప మున్సిపల్ హైస్కూల్ వంటశాల నవీకరణకు సొంత ట్రస్ట్ నుంచి నిధులు ఇస్తానన్నారు. విద్యార్థులు బాగా



చదువుకోవాలి అంటే మంచి దేహధారుడ్యంతో కూడిన ఆరోగ్యం ఉండాలి. విద్యార్థులకు సరైన పోషకాలు అందేందుకు ఏం చేయాలనే అంశంపై అధ్యయనం చేస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కేబినెట్ లో చర్చిస్తాము. దేశం బాగుండాలి అంటే మనం పెట్టుబడి పెట్టాల్సింది కాంట్రాక్టర్ల మీద కాదు. అధ్యాపకులు మంచి విలువలు ఉన్న బోధన చేస్తే దేశం బలంగా ఉంటుంది. నా టీచర్ చెప్పిన పాఠాల వల్లే నాకు దేశానికి సేవ చేయాలన్న ఆసక్తి పెరిగింది. దేశంలో అత్యధిక వేతనం టీచర్లకు వచ్చే రోజు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటాను. ఆ దిశగా ప్రయత్నం చేస్తాను. టీచర్లకు కూడా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అవసరం. తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం ద్వారా వారు అలసిపోతుంటారని పేర్కొన్నారు.

# బిగ్‌షాట్‌ల నుంచి వారిని రక్షించండి

-మొదటిపేజీ తరువాయి

కాకినాడ సెజ్ అసలు బాధితులైన పేద బీసీ రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. కాకినాడ సెజ్‌లో చిన్న రైతులు, మత్స్యకారుల నుంచి భూములు కొనుగోలు చేసిన పెద్ద కంపెనీలు లాభపడ్డాయన్నారు. కేవీరావు తక్కువ ధరకు సెజ్‌లో భూమిని కొని జీఎంఆర్ సంస్థలకు వందల కోట్లకు అమ్మారన్నారు. తరువాత జగన్ బినామీ అయిన అరబిందో కు దాదాపు 4 వేల కోట్లకు అమ్మారని వెల్లడించారు.

కాకినాడ పోర్టు ద్వారా లబ్ధి పొందిన వాటిల్లో దివీస్ కూడా ఒకటి అని తెలిపారు. భూమి కోల్పోవడంతో పాటు సముద్ర, వాయు కాలుష్యం వల్ల పేదలైన బీసీ వర్గాలు ఈ వ్యవహారంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. సెజ్ కోసం దాదాపు 10 వేల ఎకరాలు కోల్పోయిన వీరి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. కోన అటవీ వాసులకు అనుకూలంగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించకుంటే, వారి వాస్తవ సమస్యల కోసం నిరంతరం పోరాడాల్సి వస్తుందన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే చెన్నైలోని ఎన్జీటీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఏపీ పొల్యూషన్ బోర్డులకు లేఖలు రాసినట్లు తెలిపారు. పేదల నుంచి తక్కువ ధరకు బలవంతంగా భూములు కొనుగోలు చేసింది వైసీపీ నేతలే అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలోని మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు.. రైతులను మోసం చేసిన వారిలో ఉన్నారన్నారు. సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం ఆ భూములను అసలు రైతులకు ఇప్పించాలన్నారు. కబ్జా భూములు కావడంతో అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు



చేయవచ్చని చెప్పారు. భూ అసలు లబ్ధిదారులైన రైతుల తీవ్ర ఆందోళనలు జరగకుండా ఉండేందుకు పొల్యూషన్ బోర్డు సభ్యుడు, ఎన్జీటీ ప్రతినిధి, ఇతర విభాగాల అధికారులతో ఓ కమిటీని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. కేవీ రావు కూడా ఎస్ఈజెడ్ నష్టపోయిన వారికి న్యాయం చేయలేదన్నారు. బిగ్ షాట్‌లను బారి నుంచి బీసీ రైతులు, మత్స్యకారులను రక్షించాలని.. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ఉంటుందని యనమల రామకృష్ణుడు లేఖలో పేర్కొన్నారు.

## కడప పరిస్థితి ఇంత దారుణంగా ఉంటుందనుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

ఒక సినీ నటుడిగా చెబుతున్నా.. వాళ్లలోనే హీరోలను చూసుకోండి..

**పిల్లలకు పవన్ కల్యాణ్ సూచన**

తన దృష్టిలో నిజమైన హీరోలు టీచర్లే అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. హీరోలను సినిమాల్లో నటించేవారిలో కాదు.. మీ అధ్యాపకుల్లో చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయాన్ని ఒక సినీ నటుడిగా చెబుతున్నానని అన్నారు. కడప మున్సిపల్ హైస్కూల్ మెగా టీచర్–పేరెంటింగ్ మీట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సింహం గడ్డం గీసుకుంటది నేను గీసుకోను అని డైలాగులు చెబితే వెనుక రీరికార్డింగ్‌లు వస్తాయి.. సినీ హీరోలు నడిస్తే రీరికార్డింగ్‌లు ఉంటాయని అన్నారు. కానీ కార్గిల్‌లో చనిపోయిన వారికి, ఉపాధ్యాయులకు రీరికార్డింగ్‌లు ఉండవని అన్నారు. కానీ వారే నిజమైన హీరోలని.. వారిని గౌరవించాలని సూచించారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం కాదని.. సాహిత్యానికి నిలయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. గొప్ప మహనీయులు నడియాడిన నేల కడప అని అన్నారు. అన్నమయ్య, వేమన, మొల్ల పుట్టపర్తి నారాయాణచార్యులు పుట్టిన నేల ఇది అని అన్నారు. గొప్ప ప్రాంతం కాబట్టే ఇక్కడి సమావేశానికి వచ్చానని తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకునేలా రాయలసీమ మారబోతుందని అన్నారు. సరైన చదువు లేకపోతే సమాజం ముందుకు నడవడం కష్టమని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలని సూచించారు. తల్లిదండ్రులు, టీచర్ల మధ్య సమన్వయం పెరగాలని అన్నారు. దేశం బాగుండాలంటే అధ్యాపకులపై పెట్టబడులు పెట్టాలని అభిప్రాయపడ్డారు. అందరికంటే టీచర్లకు ఎక్కువ జీతం ఉండాలనేది తన కోరిక అని చెప్పారు. సమాజంలో సైబర్ క్రైమ్ రోజురోజుకూ పెరుగుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. సోషల్‌మీడియాపై అదనపు ఆంక్షలు ఉండేలా కేంద్రాన్ని కోరతానని చెప్పారు. ఆస్ట్రేలియా తరహాలో సోషల్‌మీడియా చట్టాలు తీసుకొస్తామని వెల్లడించారు. నేటి సమాజానికి విలువతో కూడిన విద్య అవసరమని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. సోషల్‌మీడియాలో ఏం చూస్తే భవిష్యత్తులో అలాగే తయారవుతారని తెలిపారు. విలువలు పాటించే వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి సహాయ గుణం అలవాటు చేసుకోవాలన్నారు. ఏపీలో డ్రగ్స్ పరిస్థితి దారుణంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ దూరం చేయాలని తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రుల నిఘా ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా తరహాలో సోషల్‌మీడియా చట్టాలు తీసుకొస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాల భవనాల్లో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తే గుండా యాక్ట్ పెట్టడం తథ్యమని హెచ్చరించారు.

## టీడీపీలో చేరుతున్నా: వాసిరెడ్డి పద్మ



ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె సంచలన ప్రకటన చేశారు. మరో వారం రోజుల్లో తాను టీడీపీలో చేరుతున్నానని చెప్పారు. విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిని ఈరోజు వాసిరెడ్డి పద్మ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. వాస్తవానికి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందినప్పటి నుంచే ఆ పార్టీకి వాసిరెడ్డి పద్మ దూరంగా ఉంటూ వచ్చారు. ఆ తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కార్యకర్తలను జగన్ పట్టించుకోలేదని... గుడ్ బుక్ పేరుతో కార్యకర్తలను మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పార్టీని నడిపించడంలో, పాలన చేయడంలో జగన్ కు బాధ్యత లేదని విమర్శించారు.

## అదానీ స్కాంలో జగన్‌పై విచారణ చేయించండి..

-మొదటిపేజీ తరువాయి

సైతం అరెస్టు చేయాల్సి వస్తోంది కదా అని అన్నారు. నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా.. %ాజుజ×%తో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి ఉందని అనలేదా అని నిలదీశారు. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని గతంలో ఆరోపణలు చేయలేదా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

**అనాడు జగన్ అమ్ముడుపోతే.. ఈనాడు మీరు అమ్ముడుపోయారా..**

**చంద్రబాబుపై షర్మిల ఆగ్రహం**

రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు. అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని, అధికారం దగ్గర పెట్టుకొని, మౌనంగా ఎందుకు ఉన్నారు అని చంద్రబాబును వైఎస్ షర్మిల నిలదీశారు. అంటే ఆనాడు జగన్ అదానీకి అమ్ముడు పోయారు.. ఇప్పుడు మీరు అమ్ముడు పోయారు అనే కదా అర్థమని ప్రశ్నించారు. మిమ్మల్ని కూడా తక్కెడలో అదానీ నిలబెట్టారు అనే కదా అర్థమని.. చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అదానీ మిమ్మల్ని కొనకపోతే, అదానీ ఒప్పందాలపై ప్రతిపక్షంలో చేసింది నిజమైన ఉద్యమం అయితే, వెంటనే %ాజదీ% ని మీ పంజరం నుంచి విడుదల చేయాలన్నారు. రూ.1750 కోట్ల ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్రాక్ విచారణ జరిపించాలని అన్నారు. తక్షణం అదానీతో చేసుకున్న సోలార్ పవర్ డీల్ ను రద్దు చేయాలన్నారు.

**ఏసీబీతో విచారణ చేయించాలి..**

“గుజరాత్‌లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారు.



## ఇళ్లు పథకంపై జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు డిమాండ్
- ఒంగోలు నగరపాలక సంస్థలో అత్యవసర కౌన్సిల్ సమావేశం
- అర్బన్ డెవలప్మెంట్‌లో మొదటి ప్రాధాన్యత ఒంగోలు నియోజకవర్గానికి కల్పిస్తాం
- ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

(తరువాయి 4లో...)

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రభుత్వ పాఠశాలలో వన్ బై వన్

**తొలి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి**

**రెండో కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్‌బాబు**

**అయోమయంలో విద్యార్థ నీ విద్యార్థులు**









**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 7)**

విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో రాజకీయ ప్రమేయం తగదని ప్రభుత్వ చట్టాలు చెబుతున్న నేపథ్యంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశంలో ఇరుపార్టీలకు చెందిన నాయకులు వేరువేరుగా ప్రసంగాలు ఇవ్వడంతో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. తొలుత స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాఠశాల ప్రాంగణానికి రాగా ఎన్‌సిసి విద్యార్థులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా పూలు జల్లుతూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం సభా వేదిక మీద తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు స్థానిక ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్, జడ్పిటిసి చేదురు విజయభాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. భావిభారత భవిష్యత్తుకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల సలహాలు పాటించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థుల మేధా సంపత్ కోసం కొత్త ప్రణాళిక రూపొందించిందని, విద్యార్థిని, విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత నెలకొందని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో విద్యార్థిని, విద్యార్థులకు అరకొర సదుపాయాలు అందుతున్నాయన్నారు. నాడు ప్రకటించిన అమ్మఒడి నేడు అందలేదని అన్నారు. అనంతరం స్థానిక ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాడు - నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పెద్దిటి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, విద్యా కమిటీ చైర్మన్ షేక్ రసూల్ ఖాన్, పాఠశాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే వెళ్లడం ఎరిక్షన్ బాబు రావడం....**

రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్స్ డే మీటింగ్ విషయంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదని చెప్పిన నేపథ్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మీటింగ్ సమావేశం విమర్శలకు తావిచ్చింది. ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ హాజరై సమావేశంలో పాల్గొని ప్రసంగించి వెళ్లిన వెంటనే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బలిదశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలసి ఆయన ప్రభుత్వం విడుదల చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సే నో టు డ్రగ్ అనే నినాదం అనగా మద్యానికి దూరంగా ఉండాలుటూ తెలిపే పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఒకే రోజు ఒకే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ఓ వైపు, నియోజకవర్గ బాధ్యతలు కూటమి ప్రభుత్వ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఇద్దరూ హాజరు కావడంతో విద్యార్థులు ఇద్దరు ఎమ్మెల్యేలు మనకు ఉన్నారా అంటూ చమత్కరించుకోవడం విశేషం.

## శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

**జ్యోతి ప్రదర్శనలో చిన్నారి భక్తులు**

**అయ్యప్ప స్వామి శరణు ఘోషతో నగరోత్సవం**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వ దీక్షా స్వాములు, భక్తులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)** శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా బాలాజీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి అభిషేకాల కార్యక్రమం శనివారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు, శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాలాజీ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి (తరువాయి 4లో...)



# విద్యార్థుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యం

## రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల సుబ్రహ్మణ్యం







**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, డిశంబర్ 7)**

విద్యార్థుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఇందుకోసం టీచర్లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేస్తున్నామన్నారు. శనివారం కొండపిలోని డాక్టర్ .బి. ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు శింగరాయకొండలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్స్) లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. కొండపి గురుకుల పాఠశాలలో తొలుత అంబేద్కర్ విగ్రహానికి వీరు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మంగళవారం విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకుల సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యార్థుల అభిప్రాయాలు తీసుకొని మెనూ లోనూ అవసరమైతే మార్పులు చేస్తామని ప్రకటించారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికే పుస్తకాలను సిద్ధం చేస్తామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థులకు బెడ్ షీట్లు, ట్రంకుపెట్టెలు కూడా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో మాదిరి గానే విద్యార్థులకు ఇచ్చే దుస్తుల సంఖ్యను పెంచుతామన్నారు. కాస్మటిక్ ఛార్జీలు కాకుండా ఆయా వస్తువులతో కూడిన కిట్లను విద్యార్థులకు అందించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. విద్యార్థులకు కావాల్సిన ఇతర సదుపాయాలు, గురుకుల పాఠశాలలో గుర్తించిన సమస్యలు, మెరుగుపర్చాల్సిన అంశాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సభాముఖంగా విద్యార్థుల తల్లిదండ్రలను మంత్రి కోరారు. దీని పై తల్లిదండ్రులు స్పందిస్తూ పాఠశాలలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా స్థలం లోతట్టుగా ఉండడం వలన వర్షాలకు నీరు నిలిచి దోమలు వస్తున్నాయని, ప్రహరీగోడ ఎత్తు పెంచితే బాగుంటుందని, డార్మెటరీలో ఫ్యాన్లు పెంచాలని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రహరీ గోడ ఎత్తు పెంచడానికి అంచనాలను అధికారులు రూపొందించారని, దీనిపై సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి వేళల్లో పోలీసు బీట్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రాంగణం మొత్తాన్ని సి.సి.టి.వి.ల పర్యవేక్షణలోకి తీసుకొని అన్ని గురుకుల పాఠశాలల్లోని భద్రతను రాష్ట్ర సచివాలయం నుండి పర్యవేక్షిస్తామని చెప్పారు. పాఠశాలల్లోని టాయిలట్స్కు మర మ్మత్తులు చేయిస్తున్నామని, నాలుగు డార్మెటరీ రూముల నిర్మాణాలకు అంచనాలు వేయించా మని మంత్రి తెలిపారు. టాయిలెట్లను మనుష్యులతో కాకుండా మెషిన్లతో శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రాంగణంలోని గ్రౌండ్ లెవలింగ్ పనులను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్య మైన విద్యతోపాటు వారి (తరువాయి 4లో...)

# విద్యార్థుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యం





ఆరోగ్యం పైనా మరింత శ్రద్ద పెట్టామని మంత్రి చెప్పారు. వివిధ అంశాలపట్ల వారి ఆసక్తి, ఆరోగ్య, అకడమిక్ వివరాలతో కూడిన హెూలిస్టిక్ ప్రోగ్రస్ కార్డులు ఇస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న తొమ్మిది మంది పిల్లలకు ఇరవై లక్షల విలువైన వైద్య చికిత్సను సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అందించామన్నారు. మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉచితంగా ఐఐటి, నీట్ పరీక్షల కోసం శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడేలా ప్రతి తరగతిలో కనీసం పది మంది టాపర్లు ఉండేలా బోధనపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొదటి సారిగా శింగరాయకొండలో బాలికల డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్స్ పండుగ వాతావరణంలో నిర్వహించడం చరిత్రాత్మకమన్నారు. గవర్నమెంట్ పాఠశాలల్లోని విద్యార్దులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వాటిని సమర్ధంగా అమలు చేయడంతోపాటు ప్రతి బిడ్డకూ బంగారు భవిష్యత్ ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు. ఇందులో భాగమే "బంగారు బాల్యం" కార్యక్రమం అని వివరించారు. బాల్య వివాహాలు చేయకుండా తమ బిడ్డలను కనీసం డిగ్రీ వరకైనా చదివిస్తామని తల్లిదండ్రులు అందరూ తీర్మానం తీసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.

**ఆ ఖర్చులు భరిస్తాం...**

పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అరుణ కుమారి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో సాధించిన ప్రగతిని వివరించారు. పదవ తరగతిలో వంద శాతం ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరాలలో 94 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించామన్నారు. ఈ ఏడాది అక్టోబర్ లో రెండురోజులపాటు జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం గా నిర్వహించామని చెప్పారు. పాఠ్యాంశేతర అంశాలలోనూ తమ విద్యార్థులు రాణిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ - రోప్ ఆటలల్లో కాంస్య బహుమతి పొంది వచ్చే ఏడాది జనవరిలో నేపాల్లో జరిగే అంతర్జాతీయ జంప్- రోప్ పోటీలకు ఎంపికయినట్లు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వారి ప్రయాణ, ఇతర ఖర్చులను సాంఘిక సంక్షేమ శాఖ తరపున భరిస్తామని ప్రకటించారు. మాథ్స్ ఒలింపియాడ్ లోనూ, అండర్ 14 జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలోనూ, అండర్-14 మరియు అండర్-17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలోనూ, జాతీయ స్ధాయి షూటింగ్ బాల్ పోటీలలోనూ, రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలోనూ, రాష్ట్ర స్థాయి జానపద పాటల పోటీలలోనూ తమ విద్యార్థులు పథకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ ప్రతిభ చూపిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మంత్రి, కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కో-ఆర్డినేటర్ శ్రీమతి.డి.జయ మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల పాఠశాలల పురోగతిని వివరించారు. కొండపి సి.ఐ. సోమశేఖర్ మట్లాడుతూ సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయకుండా తమ బిడ్డలను చదివిస్తామని తల్లిదండ్రలతోనూ, ఈ దిశగా పర్యవేక్షిస్తామని టీచర్లతోనూ, బాల్య వివాహాలు చేసుకోబోమని విద్యార్థులతోనూ ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు పాఠశాలలోని మెస్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఎం.హెచ్.ఓ. పద్మజ, ఆర్.బి.ఎస్.కె. నోడల్ ఆఫీసర్ డా. భగీరధీ, ఎం.పి.డి.ఓ. రామాంజ నేయులు, తహసీల్దార్ మురళి, ఎం.ఈ.ఓ. 1 కె.సురేఖ, ఎం.ఈ.ఓ. -2 పి.రామారావు, ఇతర అధికారులు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**శింగరాయకొండలో....**

శింగరాయకొండలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలోనూ విద్యార్థుల తల్లిదండ్రులతో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థుల పురోగతి, ఆరోగ్య, ఇతర అన్ని విషయాలలోనూ ముందడుగు కోసం టీచర్లు మరియు తల్లిదండ్రులు పరస్పరం సమన్వయంతో కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. సుందర నగర్లో విద్యార్థుల కోసం ఇప్పటికే స్కూలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పాఠశాలకు ఆటస్థలం అవసరం ఉన్నదని తల్లిదండ్రులు చెప్పగా రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న స్థలాన్ని కేటాయించే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. సోమరాజుపల్లి, మల్లిఖార్జున నగర్, బాలయోగినగర్ నుంచి స్కూల్కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉందని, జి.వి.ఆర్., దేవి సీ ఫుడ్స్ యాజమాన్యంతో మాట్లాడి బస్ సౌకర్యం కల్పించే విషయాన్ని పరిశీలించాలని వారు కోరారు. బస్ ఫుల్ అయిందంటూ బాలయోగి బస్ స్టాప్లో డ్రైవర్ లు ఆపకుండా వెళ్లిపోతున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలపై మంత్రి, కలెక్టర్లానుకూలంగా స్పందించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశ పెట్టిన హెూలిస్టిక్ ప్రోగ్రస్ కార్డులను ఈ సందర్భంగా విద్యార్థులకు వారు అందించారు. తరగతి గదులను, టాయిలెట్లను వారు పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని గురించి టీచర్లు మరియు పేరెంట్స్ను వారు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధనపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ జయమణి, తహశీల్దార్ రవికుమార్, ఎం.ఈ.ఓ 1 శ్రీనివాసులు, ఎం.ఈ.ఓ 2ఏ శ్రీనివాసరావు, ప్రధానో పాధ్యాయురాలు కె.మహాలక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్లు పథకంపై జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 7)

ఒంగోలు నగరపాలక సంస్థ నందు అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ హాల్ నందు జరిగిన సమావేశానికి మేయర్ గంగాడ సుజాత అధ్యక్షత వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో పేదలందరికీ ఇళ్లు పథకం నందు జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థ నందు జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒంగోలు అర్బన్ పరిధిలోని చిన్న మల్లేశ్వర కాలనీ, అగ్రహారం నందు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో మౌలిక సదుపాయాలు కోసం కేటాయించిన నిధులలో జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి విజిలెన్స్ విచారణ జరిపించేలా కోరతామని అన్నారు. అదే విధంగా కౌన్సిల్ నందు సభ్యులు లేవనెత్తిన సమస్యలను విన్న ఆయన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులలో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని కోరారు. నగర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని అన్నారు.తాగునీరు పైప్‌లు మరమ్మత్తుల నేపథ్యంలో నగరంలో తాగునీటి కొంత సమస్య ఏర్పడిందని , వాటిని రెండు పరిష్కరించి ప్రజల త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నూతన భవనం ఏర్పాటు చేయాలని సభ్యులు కోరడంతో రానున్న రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నూతన భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు.ఎన్.అగ్రహారం రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి పనులు ప్రారంభించిన సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావును కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.వాటితో పాటుగా 16,15,14 డివిజన్ ప్రజలు వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కౌన్సిల్ ప్రతిపాదించిన అజెండాలపై చర్చించిన సభ్యులు కొన్నిటిని రద్దు చేయగా మరి కొన్నిటిని ఆమోదించారు. కొంత మంది సభ్యులు తమ డివిజన్ లోని ప్రధాన సమస్యలను చర్చించారు.ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తనకు పిఎఈ అఫైర్స్ కమిటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకులు నారా లోకేష్ బాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చైర్మన్ గా వ్యవహరిస్తున్న అర్బన్ డెవలప్మెంట్‌లో మొదటి ప్రాధాన్యత ఒంగోలు నియోజకవర్గానికి కల్పిస్తానని అన్నారు.ప్రధానంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో కలసి మున్సిపల్ నూతన భవనం నిర్మాణం,అండర్ డ్రైనేజీ వ్యవస్థ,పోతురాజు కాలువ, తాగునీటి కొరత,ఆడిటోరియం,రెండవ బస్టాండ్,క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు.అనంతరం ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన సమస్యలపై వాదనలు జరగగా ప్రదానం కోవిడ్ పారిశుధ్య కార్మికులు తొలగింపు పై చర్చ జరగగా కమిషనర్ కే. వెంకటేశ్వరరావు సమాధానమిస్తూ పారిశుధ్య కార్మికులను తొలగించడం లేదని,పని చేయవలసిన సిబ్బంది మేస్త్రిగా చెలామణి అవుతూ జీతాలు పొందుతున్నారు అని వాటితో పాటుగా ఉన్నత విద్య చదివిన వారి పేర్లను కూడా గత ప్రభుత్వం పేర్లను చేర్చి జీతాలు తీసుకున్నారు అని సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు,మున్సిపల్ ఇంజనీర్ చంద్రయ్య, అసిస్టెంట్ కమిషనర్ రాంగోపాల్‌రెడ్డి, సిటి ప్లానింగ్ అధికారి సుధాకర్‌రావుతో పాటు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం









అభిషేకంలో భాగంగా శనివారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి వారికి మధ్యాహ్నం గణపతి పూజ, గంగ పూజ, మండపారాధన మహన్యాసక పఠనం, ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన ఇచ్చారు. మంగళహారతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శ్రీ అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ అయ్యప్పస్వామి వారిని మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో స్వామి వారిని అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. శ్రీ హరిహర క్షేత్రంలో అభిషేకాల సందర్భంగా సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అట్టహాసంగా అయ్యప్పస్వామి నగరోత్సవం**

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం వీనులవిందుగా, కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం పునస్కరించుకొని ఊరేగింపు రథాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. విశేష పూలు, విద్యుత్ దీపాలతో స్వామి వారి రథం సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు శిద్దా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నగరోత్సవం లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో జ్యోతి ప్రదర్శన నగరోత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చింది. సర్వ దీక్షా స్వాములు, గురు స్వాములు నగరోత్సవంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి భజనలు, కీర్తనలను భక్తిపారవశ్యం ఆలపించారు. మంగళవాయిద్యాలు, కీర్తనలతో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో జరిగింది. చీమకుర్తి ప్రధాన రహదారి వెంట మహిళలు శ్రీ అయ్యప్పస్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి అయ్యప్పస్వామి హారతులు అందుకొన్నారు. అయ్యప్పస్వామి నగరోత్సవంలో సర్వ దీక్షా స్వాములు, మహిళా భక్తులు,చీమకుర్తి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగింది అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి జ్యోతి ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, భక్తులకు, స్వాములకు ప్రత్యేక ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు,చీమకుర్తి కి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## కోయిలంపాడు గ్రామంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జీ బ్రదర్స్, చంద్రశేఖరపురం మండలం కోయిలంపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో జరిగిన తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని తల్లితండ్రులు వారి పిల్లలకు చదువు పై పలు సూచనలు చేశారు కోయిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి బ్రదర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పిలుపు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)

నెల్లూరు రాంజీ నగర్‌లోని వైసీపీ సిటీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 42 డివిజన్ వైసీపీ ముఖ్య నాయకులు అబ్దుల్ మస్తాన్గారి ఆధ్వర్యంలో శనివారం పలువురు వై సి పి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అందరం సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు .ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి పిలుపునిచ్చారు.

## పేరెంట్స్ మీటింగులో తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన పోలీసులు





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 7)

కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో సి ఐ కె.మల్లికార్జునరావు, ఎస్ఐ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం చాలా గొప్పది అని ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం వలన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఇంకో మేలు చేకూరుస్తుందని అలాగే తల్లిదండ్రులు కేవలం మీ పిల్లలను పాఠశాలకు పంపించడమే కాకుండా వాళ్ల ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి సారించాలని, మొబైల్ ఫోన్లకు ఈ పిల్లలను దూరంగా ఉంచాలని, మీరు క్షేమంగా ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దగలరని, అందువలన మీరు ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్లు కచ్చితంగా ధరించాలని హెల్మెట్ ధరించడం వలన ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కొంతమేరైనా ప్రాణాపాయం జరగకుండా పడుకోవచ్చు అని, అలాగే బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మీ పిల్లలను ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపించవద్దని, కనీసం డ్రైవింగ్ అంటే ఏమిటో తెలియకుండా రోడ్లపైకి రావడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదాని విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

### ట్రూ అప్ చార్జీల పేరుతో వేస్తున్న భారాలను ప్రభుత్వమే భరించాలి
### అదాని అవినీతి బాగోతాన్ని నిగ్గు తేల్చాలి
### విద్యుత్ బాదుడు ఆపేంతవరకు వామపక్ష ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలి
### రౌండ్ టేబుల్ సమావేశంలో
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణమూర్తి పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

ప్రజలపై భారాలు మోపే అదాని విద్యుత్ సెకి ఒప్పందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వి వి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ జిల్లా సమితి, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని, సర్దుబాటు చార్జీల భాగాలను ప్రజలపై మోపకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ శనివారంరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జె వివి సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం కాలంలో రాత్రి ముఖ్యమంత్రి జగన్ విద్యుత్ చార్జీలు నేరుగా పెంచకపోయిన ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై ఏడుసార్లు విద్యుత్ భారాలు మోపారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు విద్యుత్ భారాలపై పలుమార్లు ఆందోళన చేస్తూ ప్రజలపై బాదుడే బాదుడు అంటూ ప్రభుత్వం తీరును ఎండగట్టారన్నారు. అయితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ బాదుడును కొనసాగిస్తున్నారన్నారు. అదాని సౌర విద్యుత్ ఒప్పందం పేరుతో దేశంలో రూ. 2200 కోట్లు లంచాలు ఇచ్చిందని,అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి జగన్ కు రూ. 1750 కోట్లు లంచం ఇచ్చిందని అమెరికా దర్యాప్తు సంస్థలు అమెరికా కోర్టులో అవయవాలు నమోదు చేశాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం లంచాలు ఇచ్చిన అదానిని వదిలేసి తీసుకున్న జగన్ పై ఆరోపణలు చేస్తూ దిగుతున్నారన్నారు. బిజెపి నాయకులయితే అదానీపై ఆరోపణలను దేశం పై దాడులుగా అభివర్ణించటం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు నాయుడుకి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే రూ. లక్షా పన్నెండు వేల కోట్లు అదనపు భారాలు పడే సెకి ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో వేస్తున్న విద్యుత్ భారాలను ప్రభుత్వమే భరించాలనిడిమాండ్ చేశారు. రానున్న కాలంలో విద్యుత్ భారాల కు వ్యతిరేకంగా సిపిఐ నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు జి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు వినియోగించుకున్న విద్యుత్ కన్నా సర్దుబాటు చార్జీల పేరుతో వేస్తున్న భారాలే అధికమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె సైదా మాట్లాడుతూ విద్యుత్ భాగాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో తాము సైతం భాగస్వామ్యం అవుతావని హామీ ఇచ్చారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను పేదలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టేలా ఉండాలి తప్ప, భారాలుగా మారకూడదు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నాయే తప్ప, ప్రజల కోసం కాదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజలపై మరింత భారాలు మోపే అదాని విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాలను సైతం తుంగలో తొక్కుతుందన్నారు. ఉన్నత వర్గాల నుండి పన్నులు వసూలు చేసి సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యాన్ని అందించాల్సిన ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా సామాన్య ప్రజలపై అధిక భారాలు మోపుతూ దేశ సంపదను కొల్లగొట్టి అతి కొద్ది మంది గా ఉన్న కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ అదాని అవినీతి భాగవతాలు బయటపడకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. అదాని అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ విద్యుత్ మీటర్లు వద్దన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అవి ఎలా ముద్దయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్మార్ట్ మీటర్లు బిగించమని హామీ ఇస్తూనే మరి వైపు యదేచ్ఛగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంకటేష్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. ఎ. సలార్, ఐ ఫ్ టి యు జిల్లా నాయకులు మోహన్, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరరావు,ఇండియన్ లేబర్ పార్టీ నాయకులు దాసరి సుందరం,మహిళా సమాఖ్య నాయకులు యం. విజయ,ఆర్. లక్ష్మి,ఏ పి. రైతు సంఘం నాయకులు పెంట్యాల హనుమంతరావు,సిపిఐ జిల్లా నాయకులు నల్లూరి మురళి,గద్దల బాలకోటయ్య, ప్రభాకర్,రవి లెనిన్, ఎం అంజయ్య, పౌర సమాజం నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతో కక్షిదారులు ఇరువురు సమస్యను పరిష్కరించుకోవచ్చు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె శ్యాంబాబు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

మధ్యవర్తిత్వం అనే విధానం ద్వారా కక్షిదారులు ఇరువురు సమస్యను పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తి నియామకం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె శ్యాంబాబు అన్నారు .శనివారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ఆవరణలోని బార్ అసోసియేషన్ హాలు నందు న్యాయవాదులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ ప్రక్రియ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టేనని,న్యాయస్థానాలలో చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చని అన్నారు. అదేవిధంగా ఈ నెల 14వ తేదీ నిర్వహించే జాతీయ లో కాదాలతో నందు న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారం కోసం, ప్రీ లిటిగేషన్ స్థాయిలో కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు ముందుకు రావాలని అన్నారు. ఇందులో అన్ని రకాల సివిల్ కేసులు మరియు రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి షరీఫ్ మాట్లాడుతూ మధ్యవర్త్యత్వం ద్వారా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ దాస్ మాట్లాడుతూ ఈ నెల నిర్వహించే జాతీయ లోక్ అదాలకు, మధ్యవర్తిత్వంలో కేసులు పరిష్కారానికి న్యాయవాదులందరూ సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఈ రాజశేఖర్ రెడ్డి, జి రవిశంకర్, కె అంజిరెడ్డి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెదపట్టపుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 7)

మండల పరిధిలోని పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ప్రధానోపాధ్యాయులు ఎస్కే సలీం బాషా అధ్యక్షతనలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతిని, విద్యా ప్రమాణాలను వివరించారు. తల్లిదండ్రులు అన్ని తరగతుల విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలని సూచించారు ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు గ్రామకాపులు బహుమతులు అందజేశారు. గ్రామ పెద్దలు, విద్యార్థులకు జనుపనార సంచులను ప్రదానం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం పర్యవసానాల గురించి, సైబర్ నేరాలు అప్రమత్తత గురించి 9 వ తరగతి విద్యార్థినులు చక్కగా వివరించారు. కార్యక్రమంలో గ్రామ కాపులు, పెద్దలు, నాయకులు, వైద్య సిబ్బంది, ఏపీజీబీ బ్రాంచ్ ఉలవపాడు మేనేజర్, పరిశీలకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 7)

తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పాల్గొన్నారు. కనిగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు స్కూల్ హెచ్ఎం సంజీవ్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, నాయకులు పాల్గొన్నారు.

## 45094 పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు

### నిర్వహించటం గర్వించదగ్గ విషయం

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం నెల్లూరు నవాబుపేటలోని బివియస్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45,094 పాఠశాలల్లో 1,85,000 మంది ఉపాధ్యాయులతో 72 లక్షల మంది తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయటం చరిత్రలో లిఖించదగ్గ విషయమన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమిష్టి ప్రోత్సాహంతోనే విద్యార్థుల శక్తియుక్తులు ద్విగిణీకృతమవుతాయన్నారు. దిగువ తరగతిలో సాధారణ స్థాయిలో ఉండి పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన వాళ్లు అనేకమంది ఉన్నారన్నారు. అందుకే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను దండించవద్దని, ఇటువంటి సమావేశాల్లో ఉపాధ్యాయులతో మాట్లాడి వారి బలహీనతలను తెలుసుకుని ప్రోత్సహించాలన్నారు. ప్రతి పిల్లవాని ఫౌండేషన్ గట్టిగా ఉండేవిధంగా వివిధ సబ్జెక్టుల్లో బేసిక్స్ నేర్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు యువనేత విద్యాశాఖ మంత్రిగా అవిరళ కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని, వారికి చక్కని ఓరియంటేషన్ కార్యక్రమాలతో ఉత్తమ బోధకులు గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యా భోదనలో 40 ఏళ్ల అనుభవాన్ని రాష్ట్రానికి అందిస్తానన్నారు. తాను పదవ తరగతిలో మొదట తప్పానని, తదుపరి గ్రేస్ మార్కులతో పాసయ్యానన్నారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో కసితో చదివి డిగ్రీ, పీజీ లలో గోల్డ్ మెడల్ సాధించానన్నారు. తక్కువ మార్కులు వచ్చాయని ఏ విద్యార్థి అధైర్య పడవద్దన్నారు. తరచుగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను 11 మంది లబ్ధిదారులకు మంత్రి నారాయణ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖధికారి బాలాజీరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





## విద్యాభివృద్ధి కోసమే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు పాఠశాలల బలోపేతవ కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా ఒంగోలు పట్టణంలోని పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు సాదర స్వాగతం పలికారు, ముందుగా పాఠశాలల్లోని సరస్వతీ దేవి విగ్రహానికి నమస్కరించిన అనంతరం ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు,ప్రిన్సిపల్ రాధిక అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎంపి మాగుంట మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు,99 సంవత్సరాలు చరిత్ర కలిగిన పాఠశాల పివిఆర్ పాఠశాల అని కొనియాడారు, పివిఆర్ పాఠశాలను మాగుంట కుటుంబ దత్తత తీసుకుందని తెలిపారు. పాఠశాల సమస్యలపై విద్యార్థుల తల్లి తండ్రులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థులు చదువుకోవడం కోసం షెడ్,లైట్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు,తల్లితండ్రుల సమస్యలను విన్న ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి జనవరి 15వ తేదీ లోపు పాఠశాలలో షెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు,వాటితో పాటుగా పాఠశాలలో లైట్ కూడా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు శైలజ, శాండిల్య ,తాతా ప్రసాద్, ఆత్మకూరి బ్రహ్మయ్య తో పాటు పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం ,విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 7)

మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 200 మంది హాజరై వారి యొక్క పిల్లల సామర్థ్యాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు పాఠశాల యొక్క విద్య, క్రీడా అభివృద్ధి ప్రగతిని వివరించారు. కార్యక్రమంకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటం గారి బాలేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి నెల్లూరు జిల్లా డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ వాయిల యానాది హాజరై పాఠశాల పనితీరును అభినందిస్తూ విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు ముగ్గుల మరియు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కోలాటం, లెజీయంస్ ద్వారా నృత్య ప్రదర్శన చేశారు. చివరిగా తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలలోని మధ్యాహ్న భోజనం చేసి కార్యక్రమమును ఘనంగా ముగించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు
# ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 7)

విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్, జడ్పీ బాయ్స్ హై స్కూల్‌లలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లలో పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " విద్యార్థులు తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనము" కార్యక్రమం యువ నాయకుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచన అని, తాను చిన్నప్పుడు మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోనే చదివానని, ఈ పాఠశాల నుండి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, బ్యాంకు మేనేజర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని గుర్తు చేశారు. అందువల్ల పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశనుండే చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని ఇప్పటి నుండే ఉన్నత లక్ష్యం ఎంచుకొని దాన్ని సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని వారికి ఇష్టమైన చదువే చదివించాలని తల్లిదండ్రులతో అన్నారు. అప్పట్లో 1994 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ,విదేశీ పర్యటన నిమిత్తం ఒమన్ దేశం వెళ్లారని రాష్ట్రపతి గారి గౌరవార్థం సాధారణంగా ప్రోటోకాల్ అధికారులు ఎయిర్పోర్టులో రిసీవ్ చేసుకుంటారని కానీ ఆరోజు ఒమన్ దేశ రాజు గారు రాష్ట్రపతి గారిని రిసీవ్ చేసుకుని తానే స్వయంగా కారు నడుపుతూ రాష్ట్రపతిని తీసుకొని ప్యాలస్ కు వెళ్లారని కారణం అడిగితే ఒమన్ దేశ రాజు పూణేలో కొంతకాలం తన విద్యను అభ్యసించారని అప్పట్లో శంకర్ దయాల్ శర్మ తనకి పాఠాలు చెప్పారని ఆ గౌరవంతోనే తానే ఎయిర్పోర్ట్ కు వెళ్లి రిసీవ్ చేసుకున్నానని అని అన్నారు. అప్పట్లో గురువులకు ఆ రకమైన గౌరవం ఉండేదని గుర్తు చేశారు. ఆర్టికల్ 17ఆ ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ విద్య చట్టం అమల్లో ఉందని తల్లిదండ్రులు ఎవరు పిల్లలను పాఠశాలకు పంపకుండా ఉండవద్దని అన్నారు. తల్లికి వందనం పేరిట మన రాష్ట్ర ప్రభుత్వం కుటుంబం లో ఎంతమంది విద్యార్థులు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరమునకు 15వేల రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. టీచర్స్ కొరతతో కొన్ని స్కూళ్లలో డ్రాప్స్ పెరుగుతున్నాయని దాన్ని నివారించేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా త్వరలో 16800 మందితో భర్తీ చేయటం జరుగుతుందని అన్నారు. ఇటీవల మార్కాపురం పట్టణంలోని బాలికల ఎస్సి హాస్టల్ లో సందర్శించటం జరిగిందని సరైన వసతులు లేవని విద్యార్థులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత మంత్రితో మాట్లాడి 1 కోటి 10 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. త్వరలోనే మార్కాపురం పట్టణంలో ఒక బీసీ హాస్టల్ తీసుకురావడం జరుగుతుందని తద్వారా మరింతమంది చదువుకోవడానికి ఆస్కారం కలుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్, తాను ఏ విధంగా కష్టపడి ఐఏఎస్ సాధించానో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్ గురై మహిళ మృతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, డిశంబర్ 7)

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన కాటుబోయిన కాశమ్మ (35) విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కాశమ్మ తన పుట్టిల్లు మండలంలోని మోటుపల్లి గ్రామానికి వచ్చింది. శనివారం ఉదయం ఆమె ఇంట్లోని బాత్‌రూం నందు స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష







(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 7)

పొదిలి బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, చెడు వ్యసనాలకి బానిసలు కాకుండా చదువు, ఆటలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంతో కష్టపడుతున్నారని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని, అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలతో కాలువల్లో ప్రవాహాలను అడ్డుకుంటే చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 7)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడికక్కడ డ్రైనేజీ కాలువలను సైతం ఆక్రమించి, డ్రైనేజీ కాలువల గుండా మీరు ప్రవహించే వీలు లేకుండా చేస్తున్న వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని సురా పాపిరెడ్డి చౌక్ వద్ద డ్రైనేజీ కాలువలు పూడిపోయి, వర్షాలు వచ్చినప్పుడు మీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారి ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాపిరెడ్డి చౌక్ వద్ద డ్రైనేజీ కాలువలు మట్టితో పూడిపోగా వాటిని సిబ్బందిచే శనివారం తొలగింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి అక్కడ డ్రైనేజీ కాలువలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, మట్టితో కాలువలను సైతం పూడ్చివేయడం ఎవరికైనా మంచి పద్ధతి కాదన్నారు. ఇటువంటి చర్యల వల్ల కాలువల్లో డ్రైనేజీ నీరుతోపాటు భారీ వర్షాలకు కాలువల గుండా ప్రవహించవలసిన వర్షపు నీరు కూడా ఇళ్లలోకి, ప్రధాన రహదారుల్లోకి వచ్చి చేరుతుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలువల ప్రవాహాలను అడ్డగించే వారిని చూస్తూ ఊరుకోమని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్యదర్శి రాజశేఖర్ స్థానికులైన చిలకపాటి లక్ష్మయ్య, షేక్ నజీముద్దీన్, సుబ్బారావు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ ఆలయంలో అవినీతి మయం..!

### భక్తులు లేక వెలవెలబోతున్న జొన్నవాడ కామాక్షి తాయి ఆలయం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)

నెల్లూరు జిల్లాలోని జొన్నవాడ కామాక్షి తాయి ఆలయం అవినీతి మయమైందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. ఈఓ చేష్టలతో దాతలు కూడా ముందుకు రావడం లేదని గుసగుసలాడుకుంటున్నారు. ఉచిత అన్నదానంలో పాల్గొన్న భక్తులతో దుర్భాషలు వస్తున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. ఆలయ భక్తులతో అన్యప్రవర్తనతో ఆలయ ఈవో మనోభావాలు దెబ్బతిన్న భక్తులు లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ ఆశ్రయిస్తున్నారు. పూజకోక రేటు పూటకో నిబంధన పెడుతు ఆలయ ప్రతిష్ట దిగజారుతున్న ఈవో, చివరికి టెంకాయి కొట్టాలన్నా రేట్ ఫిక్సిషన్ అంటున్న ఈవో, గుడిలో నిద్ర చేయడానికి వచ్చిన భక్తులతో విభేదాలు వస్తున్నాయంటున్నారు. స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణం, అనునిత్య పూజా కార్యక్రమాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రతి శుక్రవారం భక్తులతో కిటకిటలాడే ఆలయం ఖాళీగా దర్శనంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు భక్తులు. ఆలయం వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయడంలో ఆలయ ఈవో విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. భక్తులకు పారిశుద్ధ్యం తాగునీరు సరఫరాలో ఘోర వైఫల్యం చెందారన్నారు. దాతల సహకారాన్ని వినియోగించుకోకుండా ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ భక్తులలో జోరుగా సాగుతున్న చర్చ కమిషనర్ స్థాయి అధికారి ఉండాల్సిన కామాక్షితాయి ఆలయానికి కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణ సాధ్యమా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఆలయంతో పాటు దాదాపు పది ఆలయాలకు ఆయనే ఈవోగా వ్యవహరిస్తున్న వైనం. ప్రతి ఆలయంలోను విభేదాలు అవినీతి ఆరోపణలు, గతంలో ప్రసాదాలు అమ్ముకున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేవాదాయ శాఖలో జిల్లాలో ఇంతకంటే మంచి అధికారి లేడా అంటూ విమర్శలు వస్తున్నాయి. అమ్మవారికి పరమ భక్తురాలైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సైతం ఆలయం దృష్టి సారించకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేస్తున్నారు భక్తులు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఆలయ అభివృద్ధితోపాటు ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆలయంలో జరిగే అవినీతిపై విచారణ జరపాలని భక్తులు కోరుతున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగుల వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలి

### రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన సుజన్ మాదిగ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. శనివారం రాష్ట్ర మాల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ను ఆయన స్వగ్రామమైన ముప్పాళ్ళలో కలిసి, ఎస్సీ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఆయనకు వివరించారు. దీంతో పాటుగా పదవి విరమణ 60 సంవత్సరాలు అయినప్పటికీ, వారికి పెన్షన్ సదుపాయం కూడా 3 వేలురూపాయలు కన్నా ఎక్కువ లేదని, అదే విధంగా హెల్త్ కార్డులు కూడా వాళ్లకి లేకుండా ఉన్నాయని, ఒక్కొక్క ఉద్యోగి సుమారు 35 సంవత్సరాలకు పైగా ఎస్సీ కార్పొరేషన్ లో ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయ్యే సమయంలో వారికి పెన్షన్ కూడా పూర్తిస్థాయిలో రాకపోవటం దురదృష్టకరమని, భవిష్యత్తులో వారి ఆరోగ్య, ఆలనా పాలన, అదే విధంగా వారి మీద ఆధారపడిన పిల్లల భవిష్యత్తు కూడా, అంధకారంగా మారుతుందని ఆయనకు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులు వయోపరిమితి 62 ఏళ్ళు పెంచిన మాదిరిగానే, ఎస్సీ కార్పొరేషన్ లో పనిచేసే ఉద్యోగులందరికీ 60 సంవత్సరాల వయోపరిమితి ఉన్న వారందరినీ 62 సంవత్సరాల వయోపరిమితిని పెంచేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ దృష్టికి సుజన్ మాదిగ తీసుకువెళ్లారు. స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ, తమ కార్పొరేషన్ ద్వారా నిర్ణయం తీసుకొని, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి ద్వారా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి, ఎస్సీ కార్పొరేషన్ లో పనిచేసే ఉద్యోగుల వయోపరిమితి 62 ఏళ్లు పెంచే విధంగా, దీంతోపాటు ఆరోగ్యశ్రీ కార్డులు కూడా అందించే విధంగా చర్యలు తీసుకునేలా చూస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, పాటిబండ్ల రాజశేఖర్, కొలకలూరి బాలాజీ, తేళ్ల జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణితో కొండ్రెడ్డి భేటీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)

నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ మేరకు శనివారం నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ సమీపంలోని కాకాని నివాసంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి నాయకులు రాజకీయ, పార్టీ అంశాలపైన కొద్దిసేపు చర్చించారు.

## పాలూరి వారి వివాహ వేడుకలో వైసీపీ ఇంచార్జి దద్దాలలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 7)

పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్లో డాక్టర్ పాలూరి రవీంద్రరెడ్డి, పద్మజల కుమారుడు పాలూరి సాయి నితిన్‌రెడ్డి, తులసిదేవిల వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పిసిపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు మూలే రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, పల్నాటి భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పామూరులోని ఎంపీపీ పాఠశాలలో మెగా ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న టిడిపి నాయకులు ఫత్తు మస్తాన్



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎంపీపీ స్కూల్ నందు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల మెగా ఆత్మీయ సమావేశంలో బడి పిల్లలకు పుస్తకాలు వాటర్ బాటిళ్ళను 269 బూత్ ఇంచార్జ్ షేక్ ఫత్తు, మస్తాన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు పామూరు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాష, మోబిన మౌలాలి, మాచర్ల రహిమాన్, జనసేన పార్టీ నాయకులు రహీముల్లా, సందాని, సుభాని, మహిళలు షేక్ రహీమున్ని, రమాదేవి, నూర్జహాన్, ఈశ్వరమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చైర్మన్ దృష్టికి సమస్యలను తీసుకెళ్ళిన టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు. ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా విజయవాడలో ఈరోజు ప్రమాణస్వీకారం చేస్తున్న గొట్టుముక్కల రఘురామరాజుకి ప్రమాణస్వీకారం లో పాల్గొని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియచేసి,ఈ రోజు పుట్టినరోజు కూడా జరుపుకుంటున్న గొట్టేముక్కల రఘురామరాజుకి మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు మాట్లాడుతూ రాబోయే కాలంలో మీరు 40 లక్షల మందికార్మికుల ప్రతినిధిగా ఏపీ స్టేట్ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా మీరు భవన నిర్మాణ కార్మికుల సమస్యలను, పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇప్పించాలని, వారి సంక్షేమ పరమాదిగా మీరు పని చేయాలని, టిఎన్టియూసిని బలోపేతం చేయాలని, కోరుతూ వారికి అభినందనల, శుభాకాంక్షలు తెలిపారు.

# పొదిలిలో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 7)**

పొదిలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో భాగంగా శనివారం పొదిలి బాయ్స్ హై స్కూల్ లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ నీలోఫర్, వైస్ చైర్మన్ కొమ్ము సునీత, కో ఆప్షన్ మెంబర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా రబ్బాని, ఎక్స్ అఫీషియో మెంబర్ ముళ్ళ గౌస్ బాష (పండు) ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎండీవో శోభన్ బాబు, ఎంపీడీవో సీఐటి వెంకటేశ్వర్ రావు, ఎస్ఐ వి వేమన, కరిముల్లా బేగ్, పాఠశాల హెడ్ మాస్టర్ షేక్ కరిమునబీ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పిల్లలు ప్రస్తుత కాలంలో భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఎన్నో విజయాలు మీరు సొంతం చేసుకుంటారని మీ విజయాల వెనుక మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఎంతో సహకరిస్తారని, ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు బాల్యం నుండి చదువుల్లో క్రీడల్లో అన్ని సామాజిక వర్గాల్లో వారిని ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయులు సలహాల మేరకు సహకరిస్తూ వారి పిల్లల అభివృద్ధికి మీరు ఎల్లప్పుడూ కృషి చేస్తారని పలువురు వక్తలు విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు దిశ నిర్దేశం చేశారు.

# పిల్లల చదువుల పై ప్రత్యేక దృష్టిసారించాలి

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 7)**

కనిగిరి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారనే విషయంపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ మీటింగ్ దోహదపడుతుందని అయన వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించు కోడానికి ఈ మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ సరైన వేదికని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ విజయలక్ష్మి టీచర్స్ సెక్రెటరీ దిల్షాద్ బేగం ఎక్స్ అఫీషియో సభ్యురాలు ఉమా శివలక్ష్మి, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ కోటేశ్వరి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు పట్టణానికి మరో మణిహారం

**స్టార్ హాస్పిటల్ ఎంపీ మాగుంట**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)**

మహానగరంలో వైద్య సేవల యందు పేరుగాంచిన స్టార్ హాస్పిటల్ వారి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ సేవలను పట్టణ గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో ఇచ్చే విధంగా ఒంగోలు పట్టణంలో స్టార్ హాస్పిటల్ ఔట్రీచ్ క్లినిక్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒంగోలు పట్టణంలోని సుందరయ్య భవన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఈ సెంటర్ ను నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మారిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట మాట్లాడుతూ ఒంగోలు పట్టణానికి మరొక మణిహారం స్టార్ హాస్పిటల్ అని అన్నారు. హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ నందు వైద్యం పొందిన వాటి కోసం చికిత్స అనంతరం హైదరాబాద్ వెళ్లకుండా వైద్య సలహాలు కోసం ఒంగోలు పట్టణంలో ఔట్ రీచ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు. రాష్ట్ర మారిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గుండె సమస్యలు ఎక్కువుగా వున్న తరుణంలో స్టార్ హాస్పిటల్ వారు వారి వైద్య సేవలను ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ గోపిచంద్ మాట్లాడుతూ 16 ఏళ్లుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నందు స్టార్ హాస్పిటల్ తమ వైద్య సేవలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. 300 పడకలతో ప్రారంభించిన ఈ హాస్పిటల్ నేడు అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో వుంచడం జరుగుతుందని తెలిపారు. స్టార్ హాస్పిటల్ నందు గుండె సేవలే కాకుండా లివర్, క్యాన్సర్ తోపాటు వివిధ రకాల వైద్య సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాలకు చెంది హైదరబాద్ స్టార్ హాస్పిటల్ నందు వైద్య సేవలు అందిస్తున్న వైద్య నిపుణులు ఇప్పుడు ఒంగోలు నందు వారి సేవలను అందిస్తారని వెల్లడించారు. ప్రజలందరికీ తమ అత్యుత్తమ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్ సిఓ ఓ హరి కుమార్,డాక్టర్ జోష్ణ,డాక్టర్ శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**యాగంటి మల్లికార్జునరావు**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 7)**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 8వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న భూ సమస్యలకు ఈ వేదికల ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. నాటి జగన్ 5 దేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని, దాడులు దౌర్జన్యాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు వైసిపి నాయకులు కబ్జాలకు పాల్పడి ఎన్నో భూ వివాదాలకు కారణమయ్యారన్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను వైసిపి నాయకులు కార్యకర్తలకు దోచి పెట్టేందుకు నాడు ల్యాండ్ టైటిలింగ్ చీకటి యాక్ట్ తోపాటు ఎన్నో జీవోలను జారీ చేశారన్నారు. ప్రభుత్వ భూములను కూడా సాగు చేస్తున్నట్లు కాగితాలపై చూపించి ఎంతోమంది వైసీపీ నాయకులకు భూమిని కట్టబెట్టారన్నారు. నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల భూ ములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ అవినీతి పాలనను పసికట్టిన రాష్ట్ర ప్రజలంతా పారదర్శకమైన పాలన కోసం సీఎం చంద్రబాబుకు పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తో పరుగులు పెట్టనందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 రోజులపాటు 17,524 గ్రామాలలో సదస్సులను నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి, సీఎం చంద్రబాబు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. భూ వివాదాలపై రెవెన్యూ సదస్సులలో అధికారులకు అర్జీలు దాఖలు చేసుకున్న 45 రోజులలో సరిహద్దు, భూ విస్తీర్ణంలో తేడాలు, కబ్జాలతో కోల్పోయిన భూములు, డాటెడ్, రెడ్ మార్క్, వారసత్వ పేర్ల నమోదు, సర్వే నెంబర్ల తేడా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో గాజుల చిన్న వీరాంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, కొమ్ము సంతోష్, దుర్భాగుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యం తరలించుకొని పోయే వారి పై పిడి యాక్ట్ పెట్టాలి

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)**

పేదల బియ్యం తరలించుకొని పోయే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కావలి పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో పట్టణంలోదళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలో కావలి కేంద్రంగా రైస్ మిల్లర్స్ కొందరు నాలుగు నియోజకవర్గాలను కేంద్రంగా చేసుకొని రైస్ మిల్లర్స్ ఓనర్స్ ఒక మాఫియాగా తయారై 1వ తేదీ నుండి 10వ తేదీ లోపల మండలానికి 3 లారీలు చొప్పున మిల్లర్స్‌కు చేరుతున్నాయన్నారు. వీటిని ఫాలిష్ పట్టి కొత్త ప్లాస్టిక్ బ్యాగ్‌ల్లో 25కేజీల చొప్పున నింపుకొని ప్రభుత్వానికి తిరిగి రూ.38ల లెక్కన అమ్ముతున్నారన్నారు. ఈబియ్యాన్ని తరలించేందుకు పోలీస్‌స్టిక్కర్లతో వాహనాలను ఉపయోగిస్తున్నారన్నారు. సివిల్ సప్లై అధికారులు, పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరించడం వలన ఈమాఫియా రెచ్చిపోతుందన్నారు. పేదల నోటికాడ ముద్దను తీస్తున్నారన్నారు. మాఫియా 2రూపాయిల బియ్యాన్ని 38రూపాయిలకు అమ్ముతూ ఇది ఒక మాఫియాగా తయారై కోట్ల రూపాయిలు సంపాదించి రియల్ ఎస్టేట్‌లలో పెట్టుబడిగా పెడుతున్నారని తెలిపారు. బోగోలు మండలంలో రియల్ ఎస్టేట్‌పై ఎక్కువ ఖర్చుపెడుతున్నారన్నారు. రేషన్ బియ్యానికి సంబంధి స్థానిక పెద్ద నాయకుడి ద్వారా కేసులు మాఫి చేసుకుంటున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు చేస్తూ ప్రతిలారీకి ప్రభుత్వ బియ్యం అని ఫ్లెక్సీ తగిలించుకోవడం జరుగుతుందని తెలిపారు. టాటా ఏసి లాంటి వాటికి పోలీస్‌స్టిక్కర్ అంటించి తిరుగతున్నారని తెలిపారు. అధికార పార్టీ వారి దగ్గరే వీరు ఉండి ఆ పార్టీ నాయకులతో కలిసి ఉంటున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసే పోరాటానికి అందరు మద్దతు ఇచ్చి రేషన్ మాఫియాపై పిడి యాక్ట్ పెట్టాలని తెలిపారు.పోలీస్ స్టిక్కర్లతో తిరిగే వారి బండ్లను సీజ్ చేసి పిడి యాక్ట్‌పెట్టాలని డిమాండ్ చేస్తూ పేదల బియ్యాన్ని కాపాడాలని తెలిపారు. లేకుంటే సోమవారం నుండి పోరాటం చేస్తామని తెలిపారు. చలంచర్ల లక్ష్మయ్య, జలదంకి మాల్యాద్రి, చెరుకూరి జనార్ధన్, గంగపట్నం రామదాసు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద ఉన్నప్పుడు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి

**ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)**

పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద ఉన్నప్పుడు తల్లిదండ్రులు పిల్లల చదువు బాధ్యత తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక భక్తవత్సల నగర్ 22వ వార్డులో కేఎన్ఆర్ హైస్కూల్లో జరిగిన మెగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తోకలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదువుకొని, తమ కాళ్ళ మీద నిలబడి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. పేరెంట్- టీచర్ - స్టూడెంట్స్ అందరూ సమన్వయంతో ప్రజా ప్రతినిధుల సహకారం తో పాఠశాలను అభివృద్ధి పథంలో నడపాలన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర వ్యాప్తంగా 45 వేలకు పైగా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించి మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇది మెగా ఈవెంట్ అని, ఆయన పేర్కొన్నారు. పిల్లల మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉందని, పార్లమెంటులో ఎంపీలతో ఉండటం కంటే పిల్లలతో ఉండటం చాలా సంతోషం అనిపించిందన్నారు. ఈ పాఠశాలకు తమ వంతు సహకారం అందిస్తానని, ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.

**అగ్రగామిగా నిలపాలి: శ్రీధర్‌రెడ్డి**

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల ఉన్నత ప్రమాణాలతో, మంచి ర్యాంకులు సాధించి పాఠశాలను అగ్రగామిగా నిలపాలన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఈ పాఠశాలతో మంచి అనుబంధం ఉందని, ఈ పాఠశాల అభివృద్ధికి గతంలో 3 లక్షల రూపాయలు సొంత నిధులు ఇచ్చారన్నారు. పాఠశాలకు అవసరాలు ఉంటే ఎంపీ దృష్టికి తీసుకువచ్చి సహకారం కోరుతామన్నారు. సమావేశానికి హాజరైన వారందరికీ ఎంపీ భోజన సౌకర్యం ఏర్పాటు చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు విజయ ప్రకాష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరములుగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాఠశాలను దత్తత తీసుకొని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గతంలో రాష్ట్రస్థాయిలో నాలుగు ర్యాంకులు సాధించామని, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుక వస్తామన్నారు. పాఠశాలకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు,





ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. చిన్నారులు ప్రదర్శించిన స్వాగతం నృత్యం అలరించింది. ఎంపీ, ఎమ్మెల్యే పిల్లలకు, తల్లిదండ్రులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మాలే విజయ భాస్కర్ రెడ్డి, వంశి రెడ్డి, రాజేష్ ,సమగ్ర శిక్ష పిడి ఉషారాణి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రవర్తనని తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, గుడ్ , బ్యాడ్ టచ్, రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ని దరి చేరనియ్యరాదన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలు సాధించేలా తమ వంతు కృషి చేయాలన్నారు. ఒంగోలు దోనేపూడి రాఘవరావు మెమోరియల్ నగరపాలక ఉన్నత పాఠశాల నందు శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డ్రగ్స్ వద్దు బ్రో అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు అతిగా సెల్ ఫోన్స్ వాడరాదని, ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇతర విద్యార్థుల పట్ల, ఆడపిల్లల పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ ని వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. ఆడపిల్లలు తమ తల్లిదండ్రులను తప్ప వేరే ఎవరిని నమ్మి మోసపోరాదని, సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించుటకు అవిశ్రాంతముగా కృషి చేయాలని విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మార్కుల కోసం వెంపర్లాడకుండా వారి క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు చెప్పారు. ఈ ఆధునిక కాలంలో ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేయరాదని, వారు ఆర్థిక స్వావలంబన పొందిన తర్వాతే వివాహాలు చేయాలని పేరెంట్స్ కు హితవు పలికారు. మైనర్లు వాహనాల డ్రైవింగ్ చేస్తూ చాల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారిని జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిలుపుదల చేసి, వారి బంగారు భవిష్యత్తు పాడవకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వారికి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించి, వాటిని అందుకోవడానికి ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని సూచించారు. మైనర్ బాలికలు/మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా మానవ మృగాళ్ల బారిన పడి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రక్షణకు ప్రకాశం జిల్లా పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఆడపిల్లలపై అఘాయిత్యాలు పునరావృతం కాకుండా, పాఠశాలలు/కళాశాలలో పోలీసు అధికారులు వెళ్లి గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. శిక్షించడం మాత్రమే లక్ష్యం కారాదని, మైనర్లలో నేర ప్రవృత్తిని తగ్గించడానికి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రకాశం జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆడపిల్లలు, స్త్రీలకు సంబంధించిన సమస్యల పట్ల ప్రకాశం జిల్లా పోలీసులు, అత్యంత తొందరగా, చురుకుగా స్పందించి వారిని రక్షించిన సందర్భాలను ఎస్పీ సోదాహరణంగా వివరించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకం ,రవాణా ,వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు మరియు స్థానిక పోలీస్ లకు తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డీఆర్ఆర్ఎం హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటరావు, విద్య కమిటీ అప్పారావు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 7)

మండలం బద్వీడు చెర్లోపల్లి, దేవరాజు గట్టు,అన్ని పంచాయితీ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, రత్న శంకర్ నాయక్‌ల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివాపురం మండల ప్రాథమిక పాఠశాలకి ముఖ్యఅతిథిగా పెద్దారవీడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బద్వేలు చర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సర్పంచ్ ఆకుమల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, సిసి రోడ్డు ఏర్పాటు, విద్యార్థుల తరగతి గదులలో బెంచీలను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచి ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని విద్యార్థి దశలోనే ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యావ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, వార్డు మెంబర్ మెట్టు వెంకటరామిరెడ్డి, ఐ టిడిపి సభ్యుడు అన్నెం నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఆహ్లాదకర వాతావరణంలో మెగా పేరెంట్ టీచర్ సమ్మేళనం

### ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్లో పాల్గొన్న మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)



ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్లో ఉల్లాసంగా ఆహ్లాదకర వాతావరణంలో మెగా పేరెంట్ టీచర్ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థినీ ,విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి పలు విషయాలను మంత్రి ఆనం తెలుసుకున్నారు. మెగా పేరెంట్ టీచర్ సమ్మేళనం కార్యక్రమం మొత్తాన్ని అంతా తానై ఆధ్యాంతం ఉత్సాహంగా శనివారం నిర్వహించారు మంత్రి ఆనం. పాఠశాలలో విద్యాబోధన, క్రీడలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం, మౌలిక వసతులు అన్ని చాలా బాగున్నాయని మంత్రితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు విద్యార్థులు, తల్లిదండ్రులు. ఇటీవల ఆత్మకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్ బాల్ క్రీడల్లో ప్రతిభ చూపి పంజాబ్లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 160 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ట్రాక్ సూట్లు మంత్రి అందజేశారు. మంత్రి మాట్లాడుతూ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఒకే రోజున, ఒకే సమయంలో 45 వేల పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి ఆలోచనతో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం గర్వించదగ్గ విషయమన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 404 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల కంటే కూడా నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల ద్వారానే లభిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్ చదివిన వారు కూడా పాఠాలు బోధిస్తున్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల క్వాలిఫైడ్ టీచర్లు విద్యాబోధన బోధిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాల వైపు నడిపించి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. పేద విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే తాను ఈ స్థాయికి చేరుకున్నామన్నారు. విద్యార్థులందరూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. పాఠశాలల్లోని సమస్యలను పేరెంట్ మీటింగ్ లలో తల్లిదండ్రులు నిర్భయంగా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా విద్యార్థులను తమ బిడ్డల వలే భావించి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. తరచుగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పునకు అవకాశం ఉంటుందన్నారు.




## పిల్లల చదువుల పై ప్రత్యేక దృష్టిసారించాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

మండల పరిధిలోని పలు పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారనే విషయంపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ మీటింగ్ దోహదపడుతుందని అయన వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి ఈ మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ సరైన వేదికని యారవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు,బిజెపి నాయకులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సదస్సు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

పామూరు పట్టణంలోని ఉర్దూ స్కూల్లో జరిగిన తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని తల్లితండ్రులు వారి పిల్లలకు చదువు పై పలు సూచనలు చేశారు తెలుగుదేశం నాయకులు షేక్ హాజీగౌస్. ఈ కార్యక్రమంలో ఉర్దూస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా సయ్యద్ అబ్దుల్ రషీద్,ఎంపీటీసీ కూటగుల్లా నాయబ్ రసూల్, షేక్ జిలానీ, విద్యాకమిటీ ఛైర్మన్ సి ఎచ్చ్ సంపూర్ణ,వైస్ చైర్మన్ వై మరియమ్మ,విద్యా వాలంటీర్ షేక్ ఫర్హానా,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీట్‌లో టీడీపీ నాయకులు ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

ఎంపీపీఎస్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చెడు వ్యసనాలకి బానిసలు కాకుండా చదువు మరియు ఆటలపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థుల ఉద్దేశించి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంతో కష్టపడుతున్నారని విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అని డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఉప్పలపాటి హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , జనసేన నాయకులు, బిజెపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మంత్రి నారా లోకేష్ సారథ్యంలో
# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్










(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిశంబర్ 7)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలలో భాగంగా జె.పంగులూరు మండలం,చందలూరు గ్రామంలోని వడ్డపల్లి శేషయ్య, అడ్డగడ భద్రయ్య ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశంలో విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్ నిర్మాణానికి పునాదులు పడ్డాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడంలో మార్పు వచ్చిందన్నారు. ఏపీ లో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు గురువులు తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఎందరో ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిన వారేనన్నారు. ఎక్కడ చదివామన్నది ముఖ్యం కాదని, ఎలా చదివామన్నది ముఖ్యమన్నారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదని ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. చదువుతో పాటు నిబద్ధత, సంస్కారం, క్రమశిక్షణ కూడా ముఖ్యమన్నారు. పోటీతత్వం కలిగి ఉండాలన్నారు. దార్శనికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీలో అభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగు పడుతున్నాయని. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల అడుగుజాడల్లో నడవాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. సెల్ ఫోన్లను, టెక్నాలజీని మన అభ్యున్నతికి వాడుకోవాలన్నారు. కానీ వాటికి మనం బానిసలు కాకూడదన్నారు. ప్రతిభ చూపే విద్యార్థి, విద్యార్థినులు ఉన్నత చదువులు చదివేందుకు అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులు, టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. పిల్లలకు విద్యాబోధన, మౌలిక సదుపాయాల విషయంలో తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు.

## శ్రీధనమల్లి హైస్కూల్‌లో ఘనంగా ఆత్మీయ సదస్సు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, డిశంబర్ 7)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం శ్రీధనమల్లి హై స్కూల్ లో ఘనంగా ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మంజుల ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు పిల్లల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులకు ఇచ్చారు. స్కూల్లోని ఉపాధ్యాయులు ఆత్మీయంగా పలకరించారు. అనంతరం తల్లిదండ్రులకు స్కూల్ నందు ఏర్పాటుచేసిన భోజనం చేశారు. పై కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్ పద్మజ, ప్రోగ్రామ్స్ స్పెషల్ ఆఫీసర్ భాస్కరయ్య, మెడికల్ సూపర్వైజర్ జనార్ధన, డాక్టర్ తరుణ్ సాయి, గ్రామ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట కచ్చితంగా నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 7)
మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి ఆధ్వర్యంలో తోకపల్లి రైతు సేవ కేంద్రం, రైతుల పొలాలలో మండల వ్యవసాయ అధికారి సందర్శించి, మాట్లాడుతూ తోక పల్లిలో రైతులు ఈ పంట కచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ పంట చేసుకోవడం వల్ల రైతులకి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలకి అర్హతలు పొందుతారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం మరియు ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కవులు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకాలలో చేరడానికి అర్హులే .ఈ బీమా ఆఖరి తేదీ డిసెంబర్ 15 నా ముగుస్తుంది అని తెలిపారు. ఈ పథకంలో రైతులందరూ ఈ పంట కచ్చితంగా నమోదు చేసుకుని ఉండాలి ఈ ప్రధానమంత్రి ఫసల భీమ యోజన కి అర్హులు అవుతారు. ఈ పంటను తమ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో నీ గ్రామీణ వ్యవసాయ సహాయకుల కచ్చితంగా నమోదు చేయాలని హెచ్చరించారు.

## పంటల భీమ రైతుకు ధీమా



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 7)
పీఎం ఎఫ్ బి వై రభి 2024-25 క్రాఫ్ ఇన్సూరెన్స్ వరి, మినుము, సెనగ, పెసర, వేరుశనగ నోటిఫైడ్ క్రాప్స్ గా గుర్తించబడినది రైతు ప్రీమియం కట్టుకుంటే వారు వేసిన పంటకు పంట నష్టపోయినప్పుడు క్రాప్ ఇన్సూరెన్స్ అనగా ప్రధానమంత్రి పీనల్ భీమా యోజన రబి 2024-25 పథకం కింద ఇన్సూరెన్స్ రావడం జరుగుతుంది. వరి - -ప్రీమియం 168. ఇన్సూరెన్స్-42000 కట్ ఆఫ్ డేట్- 31-12-2024,మినుము - ప్రీమియం- 38 ఇన్సూరెన్స్ -19000 -కట్ ఆఫ్ డేట్ - 15-12-2024, సెనగ -ప్రీమియం -56 -ఇన్సూరెన్స్ -28000 - కట్ ఆఫ్ డేట్ -15-12-2024,పెసర -ప్రీమియం - 36 -ఇన్సూరెన్స్ -18000 -కట్ ఆఫ్ డేట్ -15-12-2024,వేరుశనగ - ప్రీమియం -60 ఇన్సూరెన్స్ -30000 -కట్ ఆఫ్ గేట్ -15-12-2024,కాబట్టి ప్రతి రైతు కూడా క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చేసుకోవలెను. క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుటకు రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయం, ఉద్యావన సహాయకులను సంప్రదించవలెను.

## ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కందుల విగ్నేష్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 7)
యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు జన్మదినం సందర్భంగా వారి స్వగృహం వద్ద కలిసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా ఆత్మీయ సదస్సు





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, డిశంబర్ 7)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం తడ మండల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు, పిల్లల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులకు ఇచ్చారు. స్కూలు లోని ఉపాధ్యాయులు ఆత్మీయంగా పలకరించారు. అనంతరం తల్లిదండ్రులకు స్కూల్ నందు ఏర్పాటు చేసిన భోజనం చేశారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శిరీష, లక్ష్మి, దేవదానమ్మ, అమ్ములు, శ్రీదేవి, కవిత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 7)
స్థానిక కంభం గ్రామపంచాయతీ పరిధిలోని ఏడో వార్డులో గల ఉర్దూ ఎన్. ఎస్ స్కూల్లో పీటీఎం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా ). ఈ సందర్భంగా దాదా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం చాలా గొప్ప కార్యమని మునుపెన్నడు ఇలాంటి కార్యక్రమాలు ఎవరూ చేయలేదని ఈ కార్యక్రమం వలన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి మీ పిల్లల బంగారు భవిష్యత్తును ఏ విధంగా రూపుదిద్దుకోవాలో ఒక మంచి అవగాహన వస్తుందని, అంతేకాకుండా కేవలం మీ పిల్లలను స్కూలుకు పంపించడమే కాకుండా వారి ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని, మీ పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉంటుందని మీ పిల్లల చదువుపట్ల మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేసి సరి చేసుకుని అవకాశం ఇలాంటి సమావేశాల వల్ల సులభతరం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని కమ్మేసిన తెల్లటి పొగ మంచు

## ఒంగోలులో ఇబ్బంది పడిన వాహనదారులు


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)
ఒంగోలు నగరమంతా తెల్లటి పొగ మంచుతో కప్పివేసింది. ఉదయం నుండి తెల్లటి పొగ మంచు ఉండడంతో పనుల మీద బయటికి వచ్చిన వాహనదారులు ఎదురు వస్తున్న వాహనాలు కనపడక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హెడ్ లైట్ వేసుకొని దగ్గరకు వస్తే గాని ఎదురు వస్తున్న వాహనం కనిపించేది కాదు. తెల్లటి మంచుకి 10 గంటల వరకు సూర్య భగవానుడు కనపడలేదు.











# కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అలరించిన ఆత్మీయ సమావేశం





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 7)

పచ్చని తోరణాలు, పరిమళ పుష్పాలు, రంగవల్లులు, రమణీయ రాగాల నడుమ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ఆత్మీయ సమావేశానికి ఆలంబనగా నిలిచింది. కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాశాఖ అధికారి బి. మాల్యాద్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన ప్రతిష్టాత్మక మెగా పేరెంట్ టీచర్ సమావేశం ఆత్మీయ భావాలకు అద్దం పడుతూ మమతలను అక్షరాలుగా మలచి మంచి చెడుల సమీక్షకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ చేగిరెడ్డి.తులసమ్మ, తహసిల్దార్ కిరణ్ , ఎంపీడీవో వీరభద్రాచారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, సబ్ఇన్స్పెక్టర్ నరసింహారావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారి అమూల్యమైన సలహాలను, సందేశాలను వినిపించారు. విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించి సామర్థ్యాల సారూప్యాలను తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని,అనుకరణ అమ్మ,నాన్నల నుండే ఆరంభమవుతుందని, కుటుంబం నుండే సద్భావనలకు శ్రీకారం దిద్దాలన్నారు. తహసిల్దార్ కిరణ్ మాట్లాడుతూ విద్యతోనే విలువలు సాధ్యమని, బంగారు బాల్యం వారోత్సవాలను గుర్తుచేస్తూ బాల్య దశలో వ్యవహరించవలసి తీరును వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల సమావేశాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బాసటగా వుంటాయని, విద్యార్థుల సామర్థ్యాలను కచ్చితంగా అంచనా వేసే సత్తా ప్రభుత్వ పాఠశాలల సొంతమని అన్నారు. ఎంపీడీవో వీరభద్రాచారి పాఠ్య పుస్తకాలలోని అంశాలను ప్రస్తావిస్తూ విద్యార్థులతో మమేకమయ్యారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ పిల్లలకు శాపం కాకూడదంటూ,సైబర్ క్రైమ్, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి ఆట,పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.రంగవల్లులు, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు.

బంగారు బాల్యంతో విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సుభతిథి సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కంచి రామారావు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలు

విద్యార్థులకు క్రమశిక్షణతో మెలిగేలా

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి

ఎంఈవో పి శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 7)

పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఎంఈఓ పి.శ్రీనివాసరావు. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, విద్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే నేర్పాలని, నాణ్యమైన విద్యా విధానాన్ని టీడీపీ ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలని వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విద్య ప్రమాణాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ గారు విద్యా కమిటీ చైర్మన్ గొట్టం శివశంకర్ రెడ్డి. వైస్ చైర్మన్ బీ. బోయిన శివయ్య, టిడిపి నాయకులు జి రామనారాయణ్ రెడ్డి. జి వెంకట్ రెడ్డి. జానపాటి కోటేశ్వరావు. వాయిరి బ్రహ్మ రావు ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మదాపురంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 7)

హనుమంతునిపాడు మండలంలోని మహమ్మదాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల విద్యాశాఖ అధికారి రమణయ్య ముఖ్యఅతిథిగా హాజరు కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏతం శ్రీనివాసరావు అధ్యక్షత వహించడం జరిగింది. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొండయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలను శోభయమానంగా అలంకరించడం జరిగింది. ఉపాధ్యాయులంతా విద్యార్థుల యొక్క హోలిస్టిక్ రికార్డును విద్యార్థిని ,విద్యార్థుల తల్లిదండ్రులకు చూపించి వారితో చర్చించడం జరిగింది. సమావేశం చాలా గొప్ప కార్యమని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కలిసి మీ పిల్లల బంగారు భవిష్యత్తును ఏ విధంగా రూపుదిద్దుకోవాలో ఒక మంచి అవగాహన వస్తుందని అంతేగాక కేవలం మీ పిల్లలను స్కూలుకు పంపించడమే కాకుండా వారి ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని మీ పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రుల పైన ఆధారపడి ఉంటుందని మీ చదువుల పట్ల మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేసి సరి చేసుకుని అవకాశం ఇలాంటి సమావేశాల వల్ల సులభతరం అవుతుందని తెలిపారు. పాఠశాలలో ముగ్గుల పోటీలు మహిళలకు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది విద్యార్థిని విద్యార్థుల తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీని నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో దాదాపు 200 కు పైగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనగా వారికి మధ్యాహ్న భోజనం అందించడం జరిగింది.సాయంత్రం పూట విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి.

## చంద్రబాబు ఆలోచనలతో ఏపీలో మోడల్ విద్యావ్యవస్థ

విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువల పై పాఠాలు

మెగా పేరెంట్స్ -టీచర్స్ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 7)

ఏపీలో విద్యా వ్యవస్థను మెరుగు పరచాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు తన ఆలోచనా విధానాలతో రాష్ట్రంలో మోడల్ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. "మెగా పేరెంట్స్ - టీచర్స్" మీటింగ్‌లో భాగంగా గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ముండ్లపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ముఖ్య అతిధిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని, సమాజంలో ఎవరూ ఏ వృత్తి చేపట్టినా, వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, జాతిపిత మహాత్మా గాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఎన్డీయే ప్రభుత్వం బలంగా నమ్ముతోందని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందని, ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తుందని, మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని, విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువల పై కూడా పాఠ్యాంశాలు రూపొందిస్తున్నామని, మన పేరెంట్ - టీచర్స్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించటం ఒక చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ, లక్ష్మిదేవి, మండల ఎం.ఈ.ఓలు కావడి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మార్తాల సుబ్బారెడ్డి, సర్పంచ్ కడియం శేషగిరి, విద్యా కమిటీ చైర్మన్లు, నాయకులు, కౌన్సిలర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## గాయం బలరాంరెడ్డిని పరామర్శించిన దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 7)

అనారోగ్యం కారణంగా ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న హనుమంతునిపాడు మండల వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డిని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.

# నారా లోకేష్ బాబు సారధ్యంలో విద్యారంగంలో విశేష మార్పులు

విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిద్దడానికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో విద్యాబోధన

అవకాశాలను సద్వినియోగం చేసుకుని చిన్నారులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 7)

టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.ప్రస్తుత బడ్జెట్ లో రూ.29,990 కోట్లు విద్యాశాఖకు కేటాయించారు. విద్యార్థుల్లో చిన్నతనం నుంచి స్కిల్ డెవల్మెప్ మెంట్ చేసేందుకు రూ.1.48 కోట్లు కేటాయింపు జరిగిందన్నారు. గతంలో ఏ పథకానికి చూసినా, మరుగుదొడ్ల పైనా, రాళ్ల మీద, పుస్తకాల మీద ఎక్కడ పట్టిన జగనన్న పేరు, ఫొటోలే కనిపించేవన్నారు. ఆ విధానానికి మా ప్రభుత్వం స్వస్తి పలుకుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో సేవలందించి పేరు ప్రఖ్యాతలు గడించిన వారి పేర్లు పెడుతోందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారన్నారు. నాడు - నేడు పథకం పేరుతో స్కూళ్లలో రేపు అనేది లేకుండా చేశారన్నారు. నిన్న మనుబోలు హైస్కూలుకు వెళితే రూ.73 లక్షలు ఖర్చుపెట్టినట్టు శిలాఫలకం చూశాను. ఎక్కడ చూసినా శ్లాబులో కమ్ములు కనిపిస్తున్నాయన్నారు. 10 శాతం పనులు కూడా చేయకుండా బిల్లులు చేసుకున్నారన్నారు.మన బడి - మన భవిష్యత్తు పేరుతో ప్రతి పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మన ప్రజల ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సర్వేపల్లిలోని విద్యార్థుల వసతి గృహానికి రూ.11.44 లక్షలు, నిడిగుంటపాళెం హాస్టల్ కు రూ.4.48 లక్షలు మంజూరు చేశామన్నారు. మొత్తంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని హాస్టళ్ల కోసం రూ.1.20 కోట్లు మంజూరు చేస్తూ మంత్రి బాల వీరాంజనేయస్వామి లేఖ పంపారు.




ఆయనకు ధన్యవాదములు అన్నారు. సర్వేపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పాఠశాలకు క్రీడామైదానం అభివృద్ధి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు వేదిక నిర్మాణం చేపడతామన్నారు. నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యా శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విద్యార్థుల జీవితాలు ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించగల శక్తి సామర్థ్యాలు మన యువ నాయకుడిలో ఉన్నాయన్నారు.

## తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ చైర్మన్

దిల్ రాజుకు శుభాకాంక్షలు

మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, డిశంబర్ 7)

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు (మన వెలమకుచా వెంకట రమణారెడ్డి)కి తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్‌డిసి) చైర్మన్‌గా ఆయన్ను నియమించారు. ఈ సందర్భంగా మాజీ డిఆర్ యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## నాణ్యమైన విద్య ఉన్నత ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం
## వీరేపల్లి మోడల్ స్కూల్ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 7)
మండలంలోని వీరేపల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నందు శనివారం జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు , టీచర్స్ తో కలిసి ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం మంచి వాతావరణంలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అనుసంధానం చేసే విధంగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థినీ , విద్యార్థులు ఉపాధ్యాయుల గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు విద్య చెప్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థులకు రుచికరమైన భోజనం పుస్తకాలు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు.చదువు అనేది అన్నిటికంటే పెద్ద ఆస్తి పిల్లలు బాగా చదువుకునేలా అటు టీచర్లు ఇటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సాధించి తమ పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని కోరారు. నారా లోకేష్‌కు ఆలోచనలకు అనుగుణంగా కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరించడం జరిగింది.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి కోరిక మేరకు సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీచర్స్ తో కలిసి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, మోడల్ స్కూల్ చైర్మన్ తాడితోటి ప్రభాకర్, ఎమ్మార్వో లావణ్య ఎంపీడీవో విజయ, గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగారావు ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఇతర అధికారులు కూటమి నేతలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పీ పాఠశాలకు బియ్యం అందజేసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భీమా నాయక్

ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు, చైర్మన్




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 7)
పామూరు పట్టణం నందుగల జిల్లా పరిషత్ పాఠశాల నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగు పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ అంటే మత్తు కాదు డేంజర్ అని సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ అన్నారు . విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు సలహాలు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలకు 13 కట్టలు సొంత నిధులతో బియ్యం ఇస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై టి కిషోర్ బాబు పాఠశాల చైర్మన్ , టిడిపి నాయకులు, జనసేన నాయకులు , బిజెపి నాయకులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో అంగరంగ వైభవంగా ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 7)
యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు, యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి జన్మదిన వేడుకలలో పాల్గొని ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ఇర్రి కృష్ణారెడ్డి కుమార్తె జన్మదిన వేడుక

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)
పామూరు పట్టణం నందు వైసిపి నాయకులు ఇర్రి కృష్ణారెడ్డి కుమార్తె పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పామూరు ఉప సర్పంచ్ యాదవ్ సాయి కిరణ్ పాపని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై ఆటో బోల్తా

### ఇరువురికి గాయాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 7)
కంభం పట్టణంలోని సిఎల్ఆర్ కాలేజ్ దగ్గర ఉల్లిపాయల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే నంద్యాల నుండి వినుకొండకు 60 బస్తాలు దాదాపు మూడు టన్నులకు పైగా ఉల్లిపాయల లోడుతో వెళుతుండగా వాహనం యొక్క టైర్ యాక్సెల్ విరగడంతో అదుపుతప్పి వాహనం బోల్తాపడగా వాహనంలోని ఉల్లిపాయలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వాహనం నడిపే డ్రైవరుతో పాటు మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి.




# నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలు

### విద్యార్థులకు క్రమశిక్షణతో మెలిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి
### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 7)
యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను అధికారులు, టీడీపీ కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, విద్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే నేర్పాలని, నాణ్యమైన విద్యా విధానాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలని వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విద్య ప్రమాణాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య మాజీ ఎంపీపీ మంత్రుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## తాటిపర్తి జాన్ వెస్లీని పట్టించుకోరూ..!



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 7)
ఉలవపాడు మండలం బద్దిపూడి ఆది ఆంధ్ర కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపర్తి జాన్ వెస్లీ గత నాలుగు నెలల కాలం నుండి పక్షవాతం వచ్చి మంచాన ఉంటే ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు, నియోజకవర్గ నాయకులకు తెలిసిన కానీ ఎవరూ పట్టించుకునే నాధుడే లేదని ఆయన కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఇప్పటికైనా నియోజకవర్గ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాటిపర్తి జాన్ వెస్లీని పలకరించి ఆయనకు మెరుగైన వైద్యం అందే విధంగా పార్టీ నాయకులు పట్టించుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 7)

యర్రగొండపాలెం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొని నియోజకవర్గ పాస్టర్లకు నూతన దుస్తులను అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు జన్మదినం సందర్భంగా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంఛార్జి నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య వేగినాటి శ్రీను పాస్టర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### కస్తూరి బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

# తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన పోలీసులు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 7)

పట్టణంలోని గురుకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సిఐ కె.మల్లికార్జునరావు, ఎస్ఐ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం చాలా గొప్పదని, ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం వలన విద్యార్థిని లకు తల్లిదండ్రులకు ఎంతో మేలు చేకూరుస్తుందని, అలాగే తల్లిదండ్రులు కేవలం మీ పిల్లలను పాఠశాలకు పంపించడమే గాక,వాళ్ల ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి సారించాలని, మొబైల్ ఫోన్లకు ఈ పిల్లలను దూరంగా ఉంచాలని, మీరు క్షేమంగా ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దగలరని, అందువలన మీరు ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్లు కచ్చితంగా ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కొంతమేరైనా ప్రాణాపాయం జరగకుండా పడుకోవచ్చున్నారు. అలాగే బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, గంజాయి, ఆల్కహాల్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తల్లిదండ్రులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 7)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్ జన్మదిన వేడుక కనిగిరి ఎస్ కే ఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు కేకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు ధూళిపాల మల్లికార్జున రావు మాట్లాడుతూ మానసిక వికలాంగుల మధ్య సంగరాజు సాయి మనోజ్ జన్మదిన వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రరావు, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జునరావు,మాచవరం రమేష్ బాబు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, బ్రాహ్మణ సంఘం నాయకులు సాదు చలపతిరావు, గంగవరపు సాయిరాం, ధూళిపాళ్ల వివేక్, చీమలమర్రి సుబ్రహ్మణ్యం,గట్టుపల్లి రాము, అందులో సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు,దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మిక, స్థానిక సంస్థల పరిష్కారం చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ ఆఫీస్ వద్ద ధర్నా

### - రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తా - ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 7)

మేస్తులను క్లాప్ డైవర్ సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు హామీ ఇచ్చారు. ఒంగోలు నగరపాలక సంస్థ మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని శనివారం సాయంత్రం మూడు గంటల నుండి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ గౌరవ అధ్యక్షులు టి మహేష్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా మున్సిపల్ కార్మికుల మేస్త్రీలను పని నుండి నిలిపివేయడం జరిగిందన్నారు. అనేక రోజులుగా వివిధ రూపాలలో పోరాటం నిర్వహిస్తున్నామని, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కరించకుండా అనేక ఇబ్బందులు గురిచేసారని మేస్త్రీలు రెండు నెలల వేతనం లేక వాళ్ల కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుఅవ చేస్తున్న క్లాప్ డ్రైవర్లు రెండు నెలలు వేతనం పెండింగ్లో ఉందన్నారు. వేతనాలు అడిగితే మున్సిపల్ కమిషనర్ తనకు సంబంధం లేదు.. మీ ఏజెన్సీ వారి నుంచి జీతాలు తీసుకోమని చెప్పడం జరిగిందన్నారు. ఈ సమస్యల పై శనివారం ఎమ్మెల్యే రెండు రోజుల్లో మీకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి మేస్త్రీలు, క్లాప్ డైవర్ల సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో కార్మికులను ఐక్యం చేసి సమ్మెకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ కార్యదర్శి టీ విజయమ్మ, ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, గోపి, సిహెచ్ వెంకటేశ్వర్లు, క్లాప్ నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ ఐజాక్, కే శేఖర్, రాజేష్, సాయి, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తాటిపర్తికి విద్యార్థుల స్వాగతం



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 7)

త్రిపురాంతకం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జరుగుతున్న మెగా పేరెంట్ మీటింగ్‌కు వై పాలెం నియోజక వర్గ ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### డాక్టర్ ఆకుపాటి




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 7)

పామూరు పట్టణం నందు విరాట్ నగర్ లో శనివారం ప్రాథమిక పాఠశాల నందు జరిగిన ఆత్మీయ సమావేశంలో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులుడాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంతో కష్టపడుతున్నారన్నారు. విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని, అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అని ఆకుపాటి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు నెంబర్ ఆవుల నారాయణ, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.